క్లుప్తంగా

సంతోషిమాతకు శ్రావణ పూజలు



ప్రత్యేక అలంకరణలో సంతోషిమాత

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలో సంతోషిమాత అమ్మవారి ఆలయంలో అధిక శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు మోదుకూరి కిరణ్ శర్మ నేతృత్వంలో మూలవిరాట్టుకు అభిషేకాలు నిర్వహించి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.

త్రినాథ మందిర వార్షికోత్సవాలు ప్రారంభం



త్రినాథస్వామి ఉత్సవమూర్తులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బాదుర్లపేట, కలెక్టర్ కార్యాలయం వద్ద త్రినాథస్వామి మందిర స్వర్ణోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్సవ మూర్తులను నాగావళి నదిలో మంగళస్నానాలు చేయించారు. అనంతరం పంచామృతాభిషేకాల, ఆవాహనం, అర్చనలు జరిగాయి. సాయంత్రం మేళతాళాలు, విచిత్ర వేషధారణలతో జరిగిన ఊరేగింపులో భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో విజయదుర్గ



విజయదుర్గ అమ్మవారు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని నానుబాలవీధిలో విజయదుర్గ అమ్మవారిని అధిక శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు ఆరవెల్లి సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

లలితాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలు అందుకున్న అమ్మవారు

ఎచ్చెర్ల క్యాంపస్: కేకేపేటలోని లలితాదేవి ఆలయంలో శుక్రవారం దశమి, రోహిణి నక్షత్రం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. పంచామృతం, పాలతో అభిషేకాలు చేశారు.


ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ



మాట్లాడుతున్న కోర్సు కోఆర్డినేటర్ శ్రీనివాసరావు

లావేరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఈనెల ఎనిమిదో తేదీ నుంచి తామాడ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. 211 మంది ఉపాధ్యాయులకు ఇంటరేక్టివ్ ఫ్లాట్ పేనల్ బోర్డు పేరిట శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోర్సు కోఆర్డినేటర్ ఇంజరాపు శ్రీనివాసరావు ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ.. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపు కోసం ఈ శిక్షణ ఉపాధ్యాయులకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జి.డేనియల్, డీఆర్‌పీలు వి.శ్రీనివాసరావు, జి.రూబెన్ పాల్గొన్నారు.

ఎరువులు పంపిణీ



జి.సిగడాం: ఎరువులను పంపిణీ చేస్తున్న దృశ్యం

జి.సిగడాం: రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ అన్నారు. చీడిపేట గ్రామంలో రైతుభరోసా కేంద్రం ద్వారా రైతులకు రాయితీపై ఎరువులను శుక్రవారం పంపిణీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ సాకేటి నాగరాజు, ఉపసర్పంచ్ డబ్బాడ రామారావు, పంచాయతీ కార్యదర్శి వడగా గౌరీశంకరరావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ అరసవిల్లి దివ్య పాల్గొన్నారు.

అమరవీరులను స్మరించుకుందాం



ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్‌ఎంపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ మొదలవలస చిరంజీవి, నాయకులు

స్వాతంత్య్రం కోసం అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఔన్నత్యాన్ని దశదిశలా చాటి చెప్పాలని వక్తలు పిలుపునిచ్చారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల వ్యాప్తంగా శుక్రవారం నా భూమి–నా దేశం కార్యక్రమంలో భాగంగా మట్టిని సేకరించారు. అనంతరం మొక్కలు నాటారు. అమరవీరులకు వందనం చేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



లావేరు: కొత్తకుంకాం గ్రామంలో మట్టిని పట్టుకొని ప్రతిజ్ఞ జేస్తున్న ఎంపీడీవో కె.సురేష్‌కుమార్ తదితరులు



జి.సిగడాం: నడిమివలసలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మీసాల సత్యవతి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు వెంకటరమణ తదితరులు



ఎచ్చెర్ల క్యాంపస్:బొంతలకోడూరులో మాజీ సైనికోద్యోగులను సత్కరిస్తున్న దృశ్యం



ఎచ్చెర్ల క్యాంపస్:కొయ్యాం జూనియర్ కళాశాలలో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ కీర్తి తవిటినాయుడు తదితరులు



గార: అమరవీరుల బోర్డు వద్ద సెల్యూట్ చేస్తున్న ఎంపీడీఓ రమణయ్య తదితరులు



రణస్థలం: పిషిణి గ్రామంలో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్

మహిళా సంఘాలు బలోపేతం కావాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు, మహిళా సంఘాల సభ్యులు

లావేరు: మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలని పోతయ్యవలస పంచాయతీ సర్పంచ్ కొంపెల్ల అప్పన్న, వైకెపీ వీవోఏ నాగేశ్వరరావు అన్నారు. పోతయ్యవలస గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. మహిళ తీసుకున్న రుణాలను సొంత అవసరాలకు కాకుండా ఆదాయాభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు. మహిళల కోసం ప్రభుత్వం అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేయడం చేస్తోందని వాటిని వినియోగించుకోవాలన్నారు. బ్యాంకులో మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే వడ్డీ రాయితీ వస్తుందన్నారు. సమావేశంలో ఏఎన్‌ఎం సుజాత, ఎంఎల్‌హెచ్‌పీ స్వర్ణలత పాల్గొన్నారు.

దేవీ ఆశ్రమంలో పూజలు

ఎచ్చెర్ల: కుంచాలకుర్మయ్యపేట గ్రామంలోని దేవీ ఆశ్రమంలో శుక్రవారం పలు ప్రత్యేక పూజలు జరిగాయి. పీఠాధిపతి బాలభాస్కర శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నాలుగు గంటల నుంచే క్షీరాభిషేకాలు, శ్రీచక్రార్చన, ప్రత్యేక అలంకరణ, హారతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులచే లలితా పారాయణం, ఖడ్గమాల, గురుపాదాష్టకం పఠనం చేయించారు. మహామేరువుకు హారతి, పూలాభిషేకాలను చేశారు. అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

నీటి పథకం పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న నాయకులు

జి.సిగడాం: జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రజలకు మంచినీరు అందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు బూరాడ వెంకటరమణ, వాండ్రంగి గ్రామ సర్పంచ్ సాకేటి నాగరాజు అన్నారు. వాండ్రంగి గ్రామంలో నూతనంగా నిర్మించునున్న వాటర్ ట్యాంకు పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌కృషితో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు బూరాడ శ్రీదేవి, ఉపసర్పంచ్ డబ్బాడ రామారావు, బోస్ మాస్టర్, మీసాల స్వామినాయుడు ఉన్నారు.

ఫ్లెక్సీ చించివేతపై ఫిర్యాదు

లావేరు: పెదలింగాలవలస గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు లుకలాపు అప్పలనాయుడు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సుభద్రాపురం గ్రామం వద్ద ఓ భవనంపై ఫెక్సీని ఏర్పాటు చేశారు. అయితే గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దీన్ని చింపేశారు. శుక్రవారం ఉదయం ఫ్లెక్సీ చిరిగిపోయి ఉండటాన్ని గమనించిన అప్పలనాయుడు లావేరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జి.సిగడాం: జి.సిగడాం, గెద్దకంచరాం, బాతువ, ఎందువ, నడిమివలస, ఎస్.భీమవరం, ఎస్.పి.ఆర్.పురం, వెలగాడ, చెట్టుపొదిలాం, దేవరవలస, కప్పరాం, మధుపాం, నిద్దాం, గొబ్బూరు గ్రామాలకు శనివారం ఉదయం పది నుంచి సాయంత్రం నాలుగు గంటలకు వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఆ శాఖ ఈఈ బైమంనాయుడు శుక్రవారం తెలిపారు. స్థానిక రైల్వేస్టేషన్ క్రాసింగ్ వద్ద విద్యుత్ మరమ్మతులు చేపడుతున్నందున సరఫరాను నిలిపి వేస్తామని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పరిమళించిన మానవత్వం



వృద్ధుడ్ని ఆశ్రమంలో అప్పగించిన యువకులు

కాశీబుగ్గ: కన్నకొడుకులు తనను చూడటం లేదని ఇళ్లు వదిలి వచ్చేసి రోడ్డు పక్కన దీనంగా ఉన్న వృద్ధుడ్ని యువకులు ఆదుకున్నారు. వజ్రపుకొత్తూరు మండలం అనంతగిరి పంచాయతీ వెంకటాపురం రోడ్డు పక్కన భోజనం లేక దీనంగా, మాటలాడలేని పరిస్థితిలో ఉన్న వృద్ధుడిని అదే గ్రామానికి చెందిన యువకులు అన్నపానీయాలు అందించి ఆదుకున్నారు. అనంతరం కోసంగిపురంలోని అనాథ శరణాలయానికి అప్పగించారు. యువకులు తాడాల రజేష్, బడకల కాంతారావు, రంది బాష్కరరావు, లక్కోజు జిన్నారావు, రంది సాయికుమార్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మొక్క నాటుతున్న అధికారులు

కవిటి: పర్యావరణ పరిరక్షణలో భాగంగా కవిటి స్టేట్ బ్యాంక్, ఉషోదయ యువజనసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం వేర్వేరుగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ డి.అశోక్‌చక్రవర్తి, తహసీల్దార్ పి.శేఖ ర్, కోఆప్షన్ సభ్యుడు పాండవ శేఖర్, ప్రిన్సి పాల్ పి.రాజేశ్వరరావు, డీటీరామచంద్రరావు, యువజనసంఘం సభ్యులు పాల్గొన్నారు.

లైన్ షోయింగ్‌తో అధిక దిగుబడులు



వరి నాట్లు వేస్తున్న రైతులు

వజ్రపుకొత్తూరు: ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఖరీఫ్‌లో లైన్ షోయింగ్ పద్ధతిలోకొనలు తుంచి శుద్ధి చేసిన నారును నాటడం ద్వారా అధిక దిగుబడులు సాదించవచ్చునని పకృతి వ్యవసాయం పీఆర్‌పీ పెంటయ్య అన్నారు. శుక్రవారం లింగాలపాడులో పకృతి వ్యవసాయం పద్దతిలో వరి నాట్లు వేయడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గున్న వెంకటరమణ, సరస్వతి, రైతులు పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన మహిళా పోలీసులు



స్పీకర్ సీతారాంకు వినతిపత్రాన్ని అందజేస్తున్న మహిళా పోలీసులు

ఆమదాలవలస: సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న తమను హోం శాఖలోనే కొనసాగించాలని మహిళా పోలీసులు కోరారు. ఈ మేరకు ఆమదాలవలస పట్టణంలో స్పీకర్ తమ్మినేని సీతారాంను శుక్రవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. దీనికి స్పందించిన స్పీకర్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామవార్డు సచివాలయ మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ సుమలత, అసోసియేషన్ సభ్యులు చంద్రిక, సూర్యకుమారి, ప్రమీలరాణి శోభన తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యారు. అయితే ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి వివరాలు తెలియరాలేదు. వివరాల్లోకి వెళ్తే.. సుమారు యాభై ఏళ్ల వయసు గల వ్యక్తి పలాస సమీపంలోని ప్రమోద్ దాబా వద్ద శుక్రవారం వేకువజామున మూడు గంటల సమయంలో రోడ్డు దాటుతుండగా ఓ వాహనం అతి వేగంగా వచ్చి అతడిని ఢీకొట్టింది. ఢీకొట్టడమే కాకుండా అతడిపై నుంచి వాహనం వెళ్లిపోవడంతో శరీరం ఛిద్రమైపోయింది. ముఖం సైతం గుర్తు పట్టని విధంగా మారిపోయింది. కాశీబుగ్గ పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి వివరాలు సేకరించారు.

రైతులకు రూ.500 కోట్ల రుణ లక్ష్యం



లబ్ధిదారులకు డిపాజిట్ పత్రాలను అందజేస్తున్న చైర్మన్ రాజేశ్వరరావు

జి.సిగడాం: రైతులకు రూ. ఐదు వందల కోట్లు వ్యవసాయ రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని జిల్లా సెంట్రల్ బ్యాంకు చైర్మన్ కరిమజ్జి రాజేశ్వరరావు, సీఈవో డి.వరప్రసాదరావు చెప్పారు. శుక్రవారం వాండ్రంగి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ బ్యాంకు ప్రారంభం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్యంగా ఈ ఖరీఫ్‌లో మూడు వందల కోట్ల రూపాయలను రుణాలుగా ఇచ్చామని.. మిగిలిన రూ. రెండు వందల కోట్లను వచ్చే రబీలో అందజేస్తామన్నారు. తమ బ్యాంకు ద్వారా బంగారు ఆభరణాలపై ఏడు శాతం వడ్డీతో రైతులకు రుణాలు ఇస్తున్నామన్నారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే వడ్డీ రాయితీ వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో డీజీఎంలు బస్వలింగం, సత్యన్నారాయణ, పొందూరు సహకర సంఘం చైర్మన్ కొంచాడ రమణమూర్తి, జి.సిగడాం వైఎస్సార్‌సిపి మండల అధ్యక్షులు బూరాడ వెంకటరమణ, నాయకులు చిత్తిరి మోహన్, సనపల త్రినాథరావు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి పెద్దపీట



వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

లావేరు: మహిళల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ మోహనరెడ్డి పెద్దపీట వేస్తున్నారని వైఎస్సార్‌సీపీ బూత్ కమిటీ మాజీ మండల కన్వీనర్ లుకలాపు అప్పలనాయుడు అన్నారు. మహిళలకు సున్నా వడ్డీ రుణాలను ముఖ్యమంత్రి విడుదల చేసిన సందర్భంగా లింగాలవలసలోని జగనన్న ప్రజాసేవ కార్యాలయంలో దివంగత సీఎం వైఎస్సార్ విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సంఘాల సభ్యులకు రుణాలు మాఫీ చేయడమే కాకుండా తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో లింగాలవలస ఉపసర్పంచ్ బొబ్బాది గోవింద్, కొత్తకోట మాజీ సర్పంచ్ శివాంగం నాగరాజు, పార్టీ నాయకులు యందవ శ్రీనివాసరావు, ఇప్పిలి కృష్ణ, లుకలాపు చంటి, పట్నాన పారంనాయుడు, పతివాడ గురునాయుడు, గొర్లె సూర్యనారాయణ, బొబ్బాది భీమయ్య, పట్నాన పారంనాయుడు, చందక నాగరాజు, అలబోయిన అప్పలరాములు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నిర్మూలించాలి



సమావేశంలో మాట్లాడుతున్న బాలల హక్కుల కమిషనర్ చైర్మన్ కేసలి అప్పారావు

శ్రీకాకుళం అర్బన్: బాల్య వివాహాలు నిర్మూలనలో మహిళా పోలీస్ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సభ్యుడు గొండు సీతారాం, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గెద్దం ఉమ అన్నారు. శుక్రవారం శ్రీకాకుళం మహిళా డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో బ్రెడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ, కె.ఎ స్.సి.ఎఫ్ ఆధ్వర్యంలో 150 గ్రామాల మహిళా సంక్షేమ కార్యదర్శులు, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో దిశ డీఎస్పీ వాసుదేవ్, జిల్లా బాలల సంక్షేమ సమితి అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, సభ్యులు గన్నెప్పడు, రమణమూర్తి, డి.సి.పి.ఓ రమణమూర్తి, బ్రెడ్స్ ప్రతినిధి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో దేశభక్తి పెంపొందించాలి



మాట్లాడుతున్న హెడ్ పోస్టుమాస్టర్ చంద్రశేఖర్

శ్రీకాకుళం అర్బన్: జిల్లాలో ప్రతి ఇంటిపై జాతీయజెండా ఎగురవేయటం ద్వారా ప్రజల్లో దేశభక్తిభావం పెంచాలనే ఉద్దేశంతో హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు శ్రీకాకుళం హెడ్ పోస్టుమాస్టర్ డి.చంద్రశేఖర్ చెప్పారు. శుక్రవారం శ్రీకాకుళం పోస్టల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2022లో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా విజయవంతమైన నేపథ్యం ఈ ఏడాది కూడా పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పోస్టాఫీసులలో 10 వేల జెండాలు అమ్మకానికి ఉంచామని, నాణ్యతతో కూడిన జెండాలను రూ.25కే విక్రయిస్తున్నట్లు చెప్పారు. ప్రతి పోస్టాఫీసులోనూ పోస్టల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

సింగుపురం కేజీబీవీ సందర్శన

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని సింగుపురంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం చైల్డ్ రైట్ కమిషనర్ చైర్మన్ అప్పారావు, మెంబర్స్ గొండు సీతారాంలు కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. కోడిగుడ్ల సైజుపై విద్యార్థులు ఫిర్యాదు చేశారు. గుడ్లు పరి మాణం పెద్దవి ఉండేవి సరఫరా చేయించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఇంటర్మీడియెట్‌లో టాపర్స్‌గా నిలిచిన వారిని అభినందించారు.

దాతల సాయం అభినందనీయం

కవిటి: ప్రభుత్వ బడికి దాతలసాయం అభినందనీయమైనదని హెచ్‌ఎం శివరాంప్రసాద్‌పాఢి అన్నారు. శుక్రవారం రాజపురం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బడిరుణం తీర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా పూర్వవిద్యార్థి, కమలాయిపుట్టుగకు చెందిన ఉప్పాడ మోహనరావు లౌడ్ స్పీకర్ అందజేశారు. సర్పంచ్ సనపల జానకిరావు, ఎంపీటీసీ సనపల కృష్ణారావు, ఉత్తరాంధ్ర ఒడియా మైనార్టీ సంఘం అధ్యక్షుడు సత్యన్నారాయణపాఢి,బెందాళం ఢిల్లీబాబు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మణిపూర్ నిందితులను శిక్షించాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రగతిశీల కార్మిక సంఘం నాయకులు

పలాస: మణిపూర్‌లోజరుగుతున్న ఘటనలకు బాధ్యులను వెంటనే శిక్షించి ప్రశాంత వాతావరణం తీసుకురావాలని ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా కార్యదర్శి పుచ్చ దుర్యోధనరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బొడ్డపాడులో జిల్లా అమర వీరుల స్మారక మందిరం వద్ద శుక్రవారం కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు డి.నారాయణమూర్తి, డి.శ్రీరాములు, ఆర్.గుణవంతు, తామాడ త్రిలోచనరావు, యంపల్లి జోగారావు, మద్దిల ధర్మారావు, అందాల కోటేశ్వరరావు, బొడ్డు సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.